క్లుప్తంగా

మెస్ చార్జీల పెంపు హర్షణీయం



మోపాల్: గురుకుల పాఠశాలల విద్యార్థుల మెస్ చార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలు 40శాతం అదనంగా పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలివ్వడం హర్షణీయమని విద్యార్థులు పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని కంజర్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో వారు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలతో కలిసి కేక్ కట్ చేశారు. ఆర్‌సీవో సత్యనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని, విద్యారంగ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీటీడీలో అవకాశం కల్పించాలి



ఖలీల్‌వాడి: తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీలో నిజామాబాద్ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు దేగాం యాదగౌడ్‌కు అవకాశం కల్పించాలని టీటీడీపీ నిజామాబాద్ అర్బన్ ఇన్‌చార్జి వినోద్‌కుమార్ అన్నారు. నగరంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఉత్తర తెలంగాణలో టీటీడీలో అవకాశం కల్పించారని, ఇప్పుడు కూడా కల్పిస్తారని భావించినట్లు తెలిపారు. పార్టీ కోసం పని చేస్తున్న వారిని గుర్తించి టీటీడీలో అవకాశం కల్పించాలని కోరారు. నాయకులు అంబిక సత్యనారాయణ, బొబ్బ నరసింహారావు, శంకర్ ముదిరాజ్, లవంగా రాజు, ఇప్పలపల్లి విష్ణు, నాగేశ్వరరావు, స్వామి,రావెళ్ల శివ, రమేష్, ఖదీర్, భాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం



నిజామాబాద్‌నాగారం: ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాలు అభినందనీయమని, అందరికి స్ఫూర్తిగా నిలుస్తాయని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ అన్నారు. ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. మనశ్శాంతి కోవెల ఆశ్రమ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డి రాజిరెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నుడా చైర్మన్ కేశవేణు, వ్యవస్థాపకులు సాయిబాబు, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు దుస్తుల పంపిణీ



డిచ్‌పల్లి: మండలంలోని యానంపల్లి గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ సభ్యుడు షేరు భాస్కర్ దీపావళి సందర్భంగా అనాథలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. దూడం బాలగంగాధర్, వడ్ల నర్సయ్య, కొండి చిన్న గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీచక్రేశ్వర శివాలయంలో నిత్యదీపోత్సవం



బోధన్‌రూరల్: దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కార్తీకమాసం పురస్కరించుకుని పట్టణంలోని శ్రీచక్రేశ్వర శివాలయంలో నేటి నుంచి (శనివారం) నిత్యదీపోత్సవము కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శ్రీరాం రవీందర్, ఆలయ ప్రధానార్చకులు గణేష్ మహరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు దీపారాధన, సాయంత్రం ఆకాశ దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుతుగుతుందని వా రు తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు, మధ్యాహ్నం అన్నదానం, రాత్రి స్వామివారి పల్లకిసేవ ఉంటుందన్నారు. 14న సామూహిక సత్యనారాయణ వ్రతం, 15న లక్ష వత్తుల దీపోత్సవం, మాస శివరాత్రి రోజున శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- అడిషనల్ కలెక్టర్ అంకిత్
- పలు గ్రామాల్లో సిబ్బంది చేపట్టిన హౌస్ లిస్టింగ్ ప్రక్రియ పరిశీలన

నిజామాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6నుంచి నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ అంకిత్ సూచించారు. సర్వేలో భాగంగా శుక్రవారం మండలంలోని గుండారం గ్రామంలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఈసందర్భంగా ఇళ్లకు సిబ్బంది సర్వే స్టిక్కర్లు అంటించారు. ఈ ప్రక్రియను అధికారులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముందస్తుగా ఇంటింటికి స్టిక్కరింగ్ చేస్తేనే సర్వేను సులభంగా చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. సర్వే విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని సిబ్బందికి సూచించారు. తహసీల్దార్ అనురుధ్, ఎంపీడీవో సుబ్రమణ్యం, కార్యదర్శి సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మోపాల్: మండలకేంద్రంలో శుక్రవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఇళ్లకు సర్వే స్టిక్కర్లు అంటించారు. ఈప్రక్రియను శుక్రవారం ఎంపీడీవో రాములు నాయక్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్ ప్రకారం సర్వే చేపట్టి కుటుంబాల పూర్తి వివరాలు సేకరించాలని సిబ్బందికి తెలిపారు. సర్వే చేస్తున్న సమయంలో ఏమైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని, గడువులోపు సర్వేను పూర్తి చేయాలని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, కారోబార్ ప్రదీప్, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, సిబ్బంది ఉన్నారు.



గుండారంలో హౌస్‌లిస్టింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ అంకిత్



మోపాల్‌లో..

సర్వేపై సిబ్బందికి శిక్షణ

నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6నుంచి నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సిబ్బందికి మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శంకర్ శిక్షణ ఇచ్చారు. ఇంటింటి సర్వేలో తలెత్తే ఇబ్బందులు, కుటుంబసభ్యుల వివరాలు, ఆదాయ, ఆస్తి, భూ వివరాల నమోదును వివరించారు. నగరంలోని పలు డివిజన్లకు చెందిన అంగన్‌వాడీలు, ఆశ వలంటీర్లు, ఆర్పీలు, డ్వాక్రా సంఘ సభ్యులు, మెప్మా సిబ్బందికి పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. అడిషనల్ కమిషనర్ శంకర్, మేనేజర్ జనార్దన్, కమ్యూనిటీ ఆఫీసర్లు చిదుర రమేష్, గోవర్ధన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ కమిషనర్ శంకర్



శిక్షణలో పాల్గొన్న సిబ్బంది

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం



నగరంలోని కాంగ్రెస్‌భవన్‌లో ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు



సిరికొండలో..

నిజామాబాద్ సిటీ: దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, దేశాభివృద్ధిలో ఆమె పాత్ర చాలా కీలకమని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో గురువారం ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరనం తాహెర్‌బిన్ మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ సేవలు ప్రజలు ఎన్నటికీ గుర్తుపెట్టుకుంటారని అన్నారు. నుడా చైర్మన్ కేశ వేణు, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, నాయకులు గోపి, విక్కీ యాదవ్, వేణు రాజ్, సంతోష్, లింగం, ప్రీతం, శ్రీనివాస్, కై సర్, భాస్కర్, సాయిలు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంతో పాటు రావుట్ల గ్రామంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని గురువారం కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా వారు ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి, ఎర్రన్న, చందర్ నాయక్, సంతోష్, దేగాం సాయన్న, సొసైటీ చైర్మన్ గంగాధర్, ఏఎంసీ డైరెక్టర్లు సంపత్‌రెడ్డి, ముత్తెన్న, నర్సారెడ్డి, నరేందర్, జనార్ధన్, రాంరెడ్డి, రమేష్, కుందేళ్ల శ్రీనివాస్, మల్లేష్‌యాదవ్, దిగంబర్, లింబాద్రి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తీరిన రహదారి సమస్య



ఖానాపూర్‌లో నూతనంగా వేసిన రోడ్డు

- ఖానాపూర్– విఠలేశ్వరనగర్‌లో నూతన రహదారి వేసిన అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నిజామాబాద్ రూరల్: ఏళ్లతరబడి నిరీక్షణకు తెరపడింది. నగరంలోని ఒకటో డివిజన్ పరిధిలోని ఖానాపూర్–విఠలేశ్వరనగర్ ప్రజలకు నూతన రోడ్డుతో సమస్య తీరింది. పరిష్కారమైంది. దాదాపు రూ.2కోట్ల నిధులతో నూతన రహదారి పనులను అధికారులు పూర్తిచేయడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ రోడ్డు మొత్తం గుంతలు తేలడంతో అధ్వానంగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీంతో సమస్యను స్థానిక ప్రజలు ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదు. చివరకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సహకారంతో రోడ్డు సమస్యకు పరిష్కారం లభించింది. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి నెలరోజుల్లోపే నూతన రోడ్డును వేయించారు. గుండారం ఎక్స్‌రోడ్డు నుంచి ఖానాపూర్ గ్రామ చివరి వరకు నూతన రోడ్డు అదేవిధంగా విఠలేశ్వరనగర్‌లో నూతనంగా రోడ్డు వేస్తున్నారు.

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం..

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలు పరిష్కారమవుతున్నాయి. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి నెల రోజుల కిందట గ్రామ పర్యటనకు విచ్చేయగా రోడ్డు మరమ్మతుల గూర్చి ఆయన దృష్టికి తీసుకవచ్చాం. నెల రోజుల్లోపే సమస్యను పరిష్కరించారు. ప్రజల సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం.

–కొర్వ గంగాధర్, మాజీ సర్పంచ్, ఖానాపూర్

వర్షంతో అన్నదాతల అవస్థలు



సిరికొండ: వరి కోతల సమయంలో వర్షాలు కురుస్తుండటంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. గత రెండు రోజులుగా ఆకాశం మేఘావృతంగా ఉండటంతోపాటు శుక్రవారం కొద్దిపాటి వర్షం కురిసింది. దీంతో ఎండబెట్టిన ధాన్యం తడిచిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఐఎమ్‌ఏకు రాష్ట్రస్థాయి అవార్డులు



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకీ రాష్ట్రసాయిలో అవార్డులు వచ్చాయి. అక్టోబర్ 31న హైదరాబాద్‌లో ఐఎమ్ఏ జాతీయ అధ్యక్షుడు దిలీప్ భానుశాలి, రాష్ట్ర అధ్యక్షుడు కాళిప్రసాద్ జిల్లాకు చెందిన వైద్యులు శ్రీశైలం, నీలీరాంచందర్, విశాల్‌కు అవార్డులను అందజేశారు. ఆయా విభాగాల్లో అధునూతన వైద్యం, శిక్షణ తరగతులు, అవగాహన కార్యక్రమాలు, తదితర నిర్వహించినందుకు అవార్డులు వచ్చాయి.

పేకాట స్థావరాలపై దాడులు

ధర్పల్లి: ధర్పల్లి గ్రామ శివారులో గురువారం సాయంత్రం పేకాట స్థావరంపై పోలీసులు దాడులు చేశారు.పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకొని వారి వద్ద నుంచి రూ.7వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

నిజామాబాద్ రూరల్: రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు రూరల్ ఎస్‌హెచ్‌వో ఆరీఫ్ పేర్కొన్నారు. 18మందిని పట్టుకొని రూ.29,130నగదు, 16సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

మోపాల్: మండలంలోని పలు గ్రామాల్లో పేకాట ఆడుతున్న 30మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌హెచ్‌వో యాదగిరిగౌడ్‌తెలిపారు. వారి వద్ద నుంచి రూ.36,370 నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సంక్షిప్తం

లక్కీ డ్రా



డిచ్‌పల్లి: డిచ్‌పల్లిలోని శివం ఇండెన్ గ్యాస్ ఏజెన్సీలో దీపావళి సందర్భంగా లక్కీ డ్రా నిర్వహించారు. యజమాని మనోహర్, మేనేజర్ రమేష్ మాట్లాడుతూ.. దీపావళి సందర్భంగా కొత్త గ్యాస్ కనెక్షన్లు, పాత స్టౌవ్ ఇచ్చి, కొత్త స్టౌవ్ తీసుకున్న వారి కోసం డ్రా నిర్వహించినట్లు తెలిపారు. డ్రాలో గెలిచిన సాయికుమార్‌కు సిల్వర్ కాయిన్‌ను అందించారు.

కమిషనర్‌ను కలిసిన ఆర్టీసీ డిపో మేనేజర్



ఖలీల్‌వాడి: ఇటీవల నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన దిలీప్‌కుమార్‌ను శుక్రవారం నిజామాబాద్–1 ఆర్టీసీ డిపో మేనేజర్ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. దిలీప్‌కుమార్‌కు ఆయన పుష్పగుచ్ఛాలు అందజేశారు.

గడుగును కలిసిన కాంగ్రెస్ నాయకులు



నిజామాబాద్ సిటీ: రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడిగా నియామకమైన సీనియర్ నేత, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్‌ను శుక్రవారం ఆయన నివాసంలో పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు తదితరులు ఉన్నారు.

ఆవుకు అంత్యక్రియలు

నందిపేట్: మండలంలోని అయిలాపూర్ గ్రామంలో శుక్రవారం ఆవు అనారోగ్యంతో మృతి చెందింది. వీడీసీ ఆధ్వర్యంలో డప్పుల వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకొని వెళ్లి సాంప్రదాయ పద్ధతుల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు.

మహిళలు అర్థికంగా అభివృద్ధి చెందాలి



బోధన్‌టౌన్(బోధన్): డ్వాక్రా సంఘాల సభ్యులు బ్యాంకుల నుంచి తీసుకుంటున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి స్పష్టం చేశారు. బోధన్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం పట్టణ మహిళా సమాఖ్య మహాజన సభ నిర్వహించారు. సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డ్వాక్రా సంఘాల్లో లేని మహిళలను గుర్తించి వారితో నూతనంగా గ్రూపులు తయారు చేసి వారికి సైతం ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పట్టణ మహిళా సమాఖ్య ద్వారా గతేడాది రూ. 11,38,278 మిగులు లాభం సాధించినందుకు అభినందనలు తెలిపారు. కమిషనర్ వెంకట నారాయణ, మెప్మా డిస్ట్రిక్ కో–ఆర్డినేటర్ మాధవిలత, పట్టణ కోఆర్డినేటర్ శ్రీనివాస్, స్త్రీనిధి మేనేజర్ వరలక్ష్మి, కౌన్సిలర్లు పిట్ల సత్య, శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దీపావళి వేడుకలు



సిరికొండలో లక్ష్మీపూజ నిర్వహిస్తున్న వ్యాపారులు



నిజామాబాద్ రూరల్ మండలంలో..



జిల్లాకేంద్రంలో..



మోపాల్‌లో ప్రమిదలతో భగవద్గీత అక్షరాలను ఏర్పాటు చేసిన చిన్నారులు

నిజామాబాదఅర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం దీపావళి పండుగను ప్రజలు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు, వ్యాపారులు ఇళ్లు, వ్యాపారసముదాయాలను మామిడి తోరణాలు, పూలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. సాయంత్రం వేళ లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబసభ్యులతో కలిసి టపాసులు కాలుస్తూ, సంబురాలు చేసుకున్నారు. మోపాల్‌లో పలువురు చిన్నారులు దీపావళి పండుగను పురస్కరించుకుని 101 మట్టి ప్రమిదలతో భగవద్గీత రూపంలో దీపాలను వెలిగించారు. అనంతరం సనాతన సాంప్రదాయం ప్రకారం దీపావళి పండుగ నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు. –సాక్షి నెట్‌వర్క్



డిచ్‌పల్లి మండలంలో..



నగరంలో టపాసులు కాలుస్తున్న ప్రజలు



జిల్లాకేంద్రంలో దీపంతో చిన్నారి

ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



ఇందల్వాయిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



రాంపూర్‌లో..

ఇందల్వాయి: ఇందల్వాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో గురువారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించి కళాశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ రమేష్, ఇన్‌చార్జి వైస్ ప్రిన్సిపల్ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ జెడ్పీ హైస్కూల్ ఎన్సీసీ కేడెట్లు గురువారం జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా పలు గ్రామాల్లోని జాతీయ నాయకుల విగ్రహాలను శుభ్రపరిచారు. అనంతరం ఆయా విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఎన్సీసీ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ భవన్‌లో సర్వేపై సమావేశం

నిజామాబాద్ సిట: నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించన్నునట్లు కాంగ్రెస్ నగర అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశ వేణు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జరుగనున్న కుల గుణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై మధ్యాహ్నం 2.30 గంటలకు పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.సమావేశానికి నగర కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	82,400	వెండి(కిలో)	1,03,500
22 క్యారెట్స్	76,035		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	40	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	60	80	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నిసుకాయ	80	120	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	లక్కీ భాస్కర్ (తెలుగు)-10.40, 1.35, 4.35, 7.30, 10.30
స్క్రీన్-2	సింగెం అగేన్(హిందీ)-10.35,7.30 క - (తెలుగు) - 01.40 అమరన్ - (తెలుగు) - 4.30 బోల్ భూలయ్య-3(హిందీ)-10.50
స్క్రీన్-3	అమరన్ - (తెలుగు) - 10.10, 1.20, 10.30 బోల్ భూలయ్య-3(హిందీ)-4.40 క - (తెలుగు) - 7.30 అమరన్(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బోల్ భూలయ్య (హిందీ)-9.35 4.10 సంగెం అగేన్(హిందీ)-1.00, 7.35,10.45
స్క్రీన్-2	సింగెం అగేన్(హిందీ)-9.25 క(తెలుగు)-12.35,7.15 శ్రీ మురళి బఘీర(తెలుగు)-3.50 బోల్ భూలయ్య(హిందీ)-10.30
స్క్రీన్-3	బఘీర - (తెలుగు)- 12.10, 3.35, 7.00, 10.25
స్క్రీన్ -4	అమరన్(తెలుగు)-9.50 1.20 7.25 10.55 వెనమ్ ది లాస్ట్ డ్యాన్స్(ఇంగ్లీష్)-4.50
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)